RNI No: TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | మంగళవారం | పేజీలు 8
సంపుటి: 4 సంచిక:49 | జనవరి 27, 2026 | వెల: రూ.3-00





దేశ ప్రతిష్ఠకు శక్తివంతమైన ప్రతీక..

# గణతంత్ర వేడుకలు

## భారత ప్రజాస్వామ్య బలానికి ప్రతిబింబం

- ప్రధాని నరేంద్ర మోదీ
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో అద్భుత పరేడ్
- ప్రత్యేక ఆకర్షణగా వందేమాతరం 150ఏళ్ల వేడుకల థీమ్
- భద్రతా దళాల శౌర్యానికి ప్రశంస

వేద న్యూస్, న్యూఢిల్లీ ప్రతినిధి

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలను దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీకగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకుంటూ

మిగతా 2వ పేజీలో..



## సంతోష్ రావుకు సిట్ నోటీసులు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

- నేడు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ
- ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావు విచారణ పూర్తి
- రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం

2లో

# పార్టీల అటాక్!

## ఆరోపణలు, ప్రత్యారోపణలతో వేడెక్కిన రాజకీయం




వేద న్యూస్, పొలిటికల్ బ్యూరో

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు వంటి ప్రజా సమస్యల చర్చ పక్కకు పోయి.. బొగ్గు గనులు, ఫోన్ ట్యాపింగ్‌లు, డ్రగ్స్ మాఫియా వంటి ఆరోపణలే ప్రధాన ఎన్నికల అజెండాగా మారడం గమనార్హం. అధికార కాంగ్రెస్‌ను 'బొగ్గు' సెగతో ఉక్కిరిబిక్కిరి చేయాలని బీఆర్ఎస్ చూస్తుంటే, పాత ప్రభుత్వ హయాంలోని 'ట్యాపింగ్' ఉచ్చును బిగించి గులాబీ దళాన్ని డిఫెన్స్‌లో పడేయాలని రేవంత్ సర్కార్ ముప్పేట దాడి చేస్తోంది. ఈ ఇద్దరి యుద్ధంలో డ్రగ్స్, అవినీతి ఆరోపణలతో రెండు పార్టీలను కడిగిపారేస్తూ బీజేపీ త్రిముఖ పోరును మరింత రసవత్తరంగా మార్చేసింది. గల్లీ ఎన్నికల సాక్షిగా ఢిల్లీ స్థాయి స్కామ్‌లతో సాగుతున్న ఈ రాజకీయ యుద్ధం ఓటరు నాడిని ఎటు మళ్లించబోతోంది..? ఏ పార్టీ విసిరిన అస్త్రం ప్రత్యర్థిని దెబ్బతీయబోతోంది..? అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతోంది.




2లో

- బీఆర్ఎస్‌పై 'ఫోన్ ట్యాప్' కేసు ప్రయోగించిన కాంగ్రెస్
- హస్తం పార్టీ 'బొగ్గు స్కామ్' చేస్తుందని బాంబు పేల్చిన కారు పార్టీ
- రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా రెండు అంశాలు
- ఇప్పటికే హరీశ్ రావు, కేటీఆర్‌ను విచారించిన 'సిట్'
- ఆరోపణలతో బొగ్గు టెండర్లు రద్దు చేసిన కాంగ్రెస్
- రెండు పార్టీలపై విరుచుకు పడుతున్న కమలం నేతలు
- బండి సంజయ్ హాట్ కామెంట్స్‌తో మరింత రాజకీయ వేడి
- మున్సిపల్ ఎన్నికల వేళ పార్టీల వ్యూహ ప్రతివ్యూహాలు
- స్థానిక సమస్యలు మరిచి.. 'స్కామ్'లతో దాడి



## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి

- పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తాం
- పొత్తుపై ఇంకా ఎలాంటి నిర్ణయం లేదు
- మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం
- సింగరేణి పరిరక్షణకు ఉద్యమ స్ఫూర్తి అవసరం

2లో

కోదండరాం సంచలన వ్యాఖ్యలు



ఐదేళ్ల బాలిక ప్రాణం తీసిన

## చైనా మాంజా

కూకట్‌పల్లిలో విషాదం

- ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ఘటన
- నిషేధం ఉన్నా కొనసాగుతున్న రహస్య విక్రయాలు

2లో



## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

### రెండేళ్లలో అన్ని వర్గాలను మోసం చేసింది

- కేసీఆర్ పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారు
- దమ్ముంటే కాలె యాదయ్యపై చర్యలు తీసుకోవాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో

**గవర్నర్‌ను కలవనున్న బీఆర్ఎస్ బృందం**


కేటీఆర్ సారథ్యంలో సింగరేణి కుంభకోణంపై ఫిర్యాదు

2లో

భారత క్రికెట్‌కు

## తీరని లోటు

### బీసీసీఐ మాజీ అధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్ బింద్రా కన్నుమూత



- క్రికెట్‌ను వాణిజ్య శిఖరాలకు చేర్చిన దార్శనికుడిగా గుర్తింపు
- ప్రసార రంగానికి కొత్త దిశ చూపిన మహోన్నతుడు
- బీసీసీఐ సంస్కరణల శిల్పికి క్రీడా ప్రపంచం శ్రద్ధాంజలి

2లో

వేద న్యూస్

మంగళవారం | జనవరి 27, 2026

# పార్టీల అటాక్!

## ఆరోపణలు, ప్రత్యారోపణలతో వేడెక్కిన రాజకీయం

- బీఆర్ఎస్‌పై 'ఫోన్ ట్యాప్' కేసు ప్రయోగించిన కాంగ్రెస్
- హస్తం పార్టీ 'బొగ్గు స్కామ్' చేస్తుందని బాంబు పేల్చిన కారు పార్టీ
- రాష్ట్రవాప్తంగా చర్చనీయాంశంగా రెండు అంశాలు
- ఇప్పటికే హరీశ్ రావు, కేటీఆర్‌ను విచారించిన 'సిట్'
- ఆరోపణలతో బొగ్గు టెండర్లు రద్దు చేసిన కాంగ్రెస్
- రెండు పార్టీలపై విరుచుకు పడుతున్న కమలం నేతలు
- బండి సంజయ్ హాట్ కామెంట్స్‌తో మరింత రాజకీయ వేడి
- మున్సిపల్ ఎన్నికల వేళ పార్టీల వ్యూహ ప్రతివ్యూహాలు
- స్థానిక సమస్యలు మరచి.. 'స్కామ్'లతో దాడి




**వేద న్యూస్, పొలిటికల్ బ్యూరో**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ సమీపిస్తున్న వేళ, రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా తీవ్ర స్థాయిలో వేడెక్కాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. ఈ మూడు ప్రధాన పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, స్కాంల దాడులు, విచారణల రాజకీయాలతో ఎన్నికల వాతావరణం పూర్తిగా హాట్ హాట్ గా మారాయి. సింగరేణి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల నుంచి ఫోన్ టాపింగ్ కేసు వరకు.., డ్రగ్స్ సరఫరా ఆరోపణల నుంచి దుష్ప్రచారం వరకు.. ప్రతీ అంశాన్ని ఎన్నికల అస్త్రంగా మార్చుకుంటూ పార్టీలు ఒకరిపై ఒకరు తీవ్రంగా విరుచుకుపడుతున్నాయి.

### 'ఫోన్ టాపింగ్'తో కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెరపైకి తీసుకొచ్చిన అతి పెద్ద ఆయుధం ఫోన్ టాపింగ్ కేసు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నేతలు, అధికారులు, వ్యాపారవేత్తల ఫోన్లు అక్రమంగా టాప్ చేశారన్న ఆరోపణలపై ప్రస్తుతం సిట్ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు నేతలు విచారణకు హాజరుకావడం రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తం చేసింది. కాగా, బీఆర్ఎస్ ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకారం అని.. ఎన్నికల ముందు మాపై దుష్ప్రచారం చేయడానికే ఈ కేసు అంటూ ఆరోపిస్తోంది. కేటీఆర్ ఈ వ్యవహారాన్ని డైవర్షన్ పాలిటిక్స్ గా అభివర్ణిస్తూ, తనపై చేసిన ఆరోపణలకు చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

### బొగ్గు గనుల అంశంతో బీఆర్ఎస్

మున్సిపల్ ఎన్నికల ముందు రాజకీయ అగ్నికి ఆజ్యం పోసిన ప్రధాన అంశం సింగరేణి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వ్యవహారం. బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్ సహా కాంగ్రెస్ ప్రభుత్వం భారీ అవినీతి చేశిందని ఆరోపిస్తూ, టెండర్ల షరతుల్లో అక్రమ మార్పులు, కొన్ని కంపెనీలకు అనుకూలంగా నిబంధనల మార్చడం, కోట్ల రూపాయల నష్టానికి రాష్ట్రాన్ని గురి చేశారనే ఆరోపణలు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో కొన్ని టెండర్లను ప్రభుత్వం రద్దు చేయడం, కేంద్ర కోల్ మంత్రిత్వశాఖ ప్రత్యేక కమిటీని పంపి పరిశీలన ప్రారంభించడం బీఆర్ఎస్ ఆరోపణలకు మరింత బలం చేకూర్చింది. కాగా, టెండర్ల రద్దు చేయడంతోనే స్కాం జరిగిందని ప్రభుత్వం పరోక్షంగా ఒప్పుకున్నట్లే అని.. న్యాయ విచారణ తప్పక జరగాల్సిందే అంటూ బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది.

### మధ్యలో బీజేపీ ఎంట్రీ..

ఈ రెండు పార్టీల మధ్య యుద్ధంలో బీజేపీ కూడా పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. బీజేపీ నేతలు బీఆర్ఎస్‌పై ఫోన్ టాపింగ్ ఆరోపణలు, డ్రగ్స్ సరఫరా, పోలీసు వ్యవస్థను రాజకీయంగా దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు చేస్తున్నారు. అదే సమయంలో, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సిట్ విచారణపై కూడా బీజేపీ పాక్షికత ఆరోపణలు చేస్తోంది. విచారణను కూడా రాజకీయ ఆయుధంగా వాడుతున్నారు అని బీజేపీ విమర్శిస్తోంది. దీంతో రాష్ట్ర రాజకీయాలు ప్రస్తుతం కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అనే త్రిముఖ పోటీగా మారాయి.

### ఎన్నికల వ్యూహం..

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ స్థానిక సమస్యలు, మౌలిక వసతులు, పట్టణాభివృద్ధి.. ఇవన్నీ పక్కన పడిపోయి, స్కాంలు, కేసులు, ఆరోపణలే ప్రధాన ఎన్నికల అజెండాగా మారుతున్నాయి. అన్ని పార్టీ ప్రత్యర్థి పార్టీని అవినీతిపార్టీగా చిత్రీకరించడంలో బిజీగా ఉన్నాయి.

---

### దేశ ప్రతిష్ఠకు శక్తివంతమైన ప్రతీక..

# గణతంత్ర వేడుకలు




మొదటి పేజీ తరువాయి

గణతంత్ర వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత స్పష్టంగా ప్రదర్శితమయ్యాయని పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రతిబింబించిందని, దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో ఉన్న అచంచల నిబద్ధతకు ఇది నిదర్శనమని మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. పరేడ్ ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర వీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది గణతంత్ర వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి. పరేడ్ ముగిసిన అనంతరం ప్రతి ఏటా మాదిరిగానే ప్రధాని మోదీ ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. ఆయనను చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేక వస్త్రధారణతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు.

## భారత క్రికెట్‌కు తీరని లోటు..

### బీసీసీఐ మాజీ అధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్ బింద్రా కన్నుమూత

**వేద న్యూస్, ఢిల్లీ ప్రతినిధి**

భారత క్రికెట్ వికాసానికి అమూల్యమైన సేవలు అందించిన మాజీ క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్ బింద్రా (84) ఏళ్ల వయసులో ఢిల్లీలోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన మృతి వార్త తెలియగానే క్రికెట్ వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. భారత క్రికెట్‌ను అంతర్జాతీయ స్థాయిలో బలోపేతం చేయడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైనదిగా గుర్తింపు పొందింది. క్రికెట్ ప్రసారాల విషయంలో అప్పట్లో ఉన్న ఏకాధిపత్యాన్ని ప్రశ్నిస్తూ 1994లో సుప్రీం న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ఇంద్రజిత్, భారత క్రికెట్‌కు కొత్త దిశను చూపించారు. ఆయనకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో దేశంలో క్రికెట్ ప్రసార రంగంలో పోటీ పెరిగి, భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ ప్రసార మార్కెట్‌గా ఎదగడానికి బాటలు వేసింది. ఈ నిర్ణయం క్రికెట్ ఆదాయ వనరులను విస్తరించడంతో పాటు ఆటగాళ్లకు, సంఘాలకు ఆర్థికంగా బలాన్ని చేకూర్చింది. ఇంద్రజిత్ గొప్ప దార్శనికుడిగా పేరొందారు. వ్యవస్థ నిర్మాణం, పరిపాలనా సంస్కరణలు, ఆటగాళ్లకు అనుకూల వాతావరణం కల్పించడం వంటి అంశాల్లో ఆయన కృషి చిరస్మరణీయం. ఆయన నాయకత్వంలో భారత క్రికెట్ కొత్త స్థాయికి చేరిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆయన మృతిపట్ల క్రికెట్ సంఘాల ప్రతినిధులు, మాజీ ఆటగాళ్లు సంతాపం తెలియజేశారు. ఆయన వారసత్వం భావి తరాలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. పంజాబ్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా దీర్ఘకాలం సేవలందించిన ఇంద్రజిత్, మొహాలీ స్టేడియం నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం ఆ స్టేడియానికి ఆయన పేరును పెట్టడం ద్వారా సంఘం ఆయన సేవలను గౌరవించింది. 1987 ప్రపంచకప్ నిర్వహణలోనూ ఆయన పాత్ర విశేషమైనది. 1993 నుంచి 1996 వరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 2014 తర్వాత క్రికెట్ పరిపాలన నుంచి విరమించిన ఆయన, చివరి వరకు క్రీడాభివృద్ధిపై ఆసక్తితోనే కొనసాగారు. భారత క్రికెట్ ఒక గొప్ప మార్గదర్శిని కోల్పోయిందన్న భావనతో క్రీడా లోకం శోకసంద్రంలో మునిగింది.

## ఐదేళ్ల బాలిక ప్రాణం తీసిన చైనా మాంజా

### ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఘటన

### కూకట్‌పల్లిలో విషాదం

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి**



చైనా మాంజా కారణంగా మరో విషాద ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఐదేళ్ల బాలిక ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్‌పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివరాల ప్రకారం, వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. ఒక్కసారిగా అదుపు తప్పి ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయాలవల్ల బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మాంజా ఎలా అక్కడికి చేరింది, ఎవరు విక్రయించారనే అంశాలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చైనా మాంజా సాధారణ నూలు దారం కాదని అధికారులు హెచ్చరిస్తున్నారు. నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారయ్యే ఈ దారంపై గాజు ముక్కల పొడి పూయడం వల్ల ఇది పక్షుల రెక్కలు, మనుషుల నరాలను కోసేంత ప్రమాదకరంగా మారుతుంది. తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా అమ్మకాలు, వినియోగంపై నిషేధం విధించినప్పటికీ, కొందరు రహస్యంగా విక్రయించడం వల్ల ఇలాంటి ప్రాణాంతక ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విక్రయాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి.

## సంతోష్ రావుకు సిట్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం
- నేడు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ
- ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావు విచారణ పూర్తి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి**



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావు కు ప్రత్యేక దర్యాప్తు బృందం నోటీసులు జారీ చేసింది. రేపు జనవరి 27న మధ్యాహ్నం మూడు గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు లను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సంతోష్ రావుకు కూడా నోటీసులు జారీ కావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. బీఆర్ఎస్ కీలక నేతలకు వరుసగా నోటీసులు అందుతుండటంతో సిట్ దర్యా ప్తు వేగం పెరిగిందనే చర్చ జరుగుతోంది. ఈ కేసులో బాధ్యులెవరో తేల్చేందుకు అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. దర్యాప్తు ఎటువంటి మలుపు తిరుగుతుందన్న దానిపై రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి

### కోదండరాం సంచలన వ్యాఖ్యలు

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి**

తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి నెలకొన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల విషయంలో తమ పార్టీ వైఖరిని అధికార పార్టీకి ఇప్పటికే తెలియజేశామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని తెలంగాణ జన సమితి నిర్ణయించుకున్నదని కోదండరాం వెల్లడించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల అంశంపై కాంగ్రెస్ పార్టీని సంప్రదించామని, ఆ పార్టీ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని చెప్పారు. అయితే తమ పార్టీ మాత్రం ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డపై ఉందని కోదండరాం ఉద్ఘాటించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సింగరేణిని కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లనివ్వబోమని స్పష్టంగా చెప్పారు. తాను కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడినేనని వెల్లడించారు. అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ చేసిన సమయంలో భయం లేని వారికి, ఇప్పుడు విచారణ వస్తే ఎందుకు భయం వేస్తోందని ప్రశ్నించారు. అమరవీరుల త్యాగాలతో సాధించిన తెలంగాణలో ప్రజలు పదేళ్లపాటు అధికారమిచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని కోదండరాం విమర్శించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తప్ప రాష్ట్ర ప్రజలకు లాభం చేకూరలేదని దుయ్యబట్టారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు

## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి: కేటీఆర్

**వేద న్యూస్, చేవెళ్ల**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగలో తొక్కుతున్నారని, అనేక అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పక్కన పెట్టి పరిపాలనను విస్మరించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కండువా కప్పి వారికి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్ మేతుకుపల్లి, పీ.ఎన్.రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే మోసం చేస్తారని తాము ముందే చెప్పామని, రెండు సంవత్సరాల్లో ఏ ఒక్క వర్గాన్ని కూడా వదిలిపెట్టకుండా కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న ప్రజలు, కాంగ్రెస్ పాలనలో నిరాశకు గురవుతున్నారని అన్నారు. అలాగే శాసనసభ స్పీకర్ వ్యవహారంపై విమర్శలు గుప్పిస్తూ, చేవెళ్ల యాదయ్య కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా స్పీకర్ గుర్తించకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. కాలె యాదయ్య తనను గెలిపించిన పార్టీని వదిలి పదవులు, లాభాల కోసం కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు దమ్ముంటే తమ పార్టీలో చేరిన యాదయ్యపై చర్యలు తీసుకుని ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పేర్కొంటూ, అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## శ్రీకాంత్ చారికి మహానంది అవార్డు



**వేద న్యూస్, హనుమకొండ**

సామాజిక సేవా రంగంలో విశేష కార్యక్రమాలు నిర్వహించిన వరంగల్ పెద్దమ్మగడ్డ ప్రాంతానికి చెందిన సామాజికవేత్త మియపురం శ్రీకాంత్ చారి ప్రతిష్టాత్మక మహానంది అవార్డు అందుకున్నారు. స్వామి వివేకానంద , నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల -2026 సందర్భంగా హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో విజయధారి ఫౌండేషన్, శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి, కాళోజి తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్, తెలుగు వెలుగు సాహితీ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలను ఆదివారం ప్రధానం చేశారు. ఎన్నో సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహించిన మియపురం శ్రీకాంత్ చారిని మహానంది అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వ్యవస్థాపకుడు శాంతి కృష్ణ మాట్లాడుతూ కరోనా ముందు నుంచి ఇప్పటివరకు ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టిన శ్రీకాంత్ చారిని అభినందించారు. ఆయన చేసిన కార్యక్రమాలను వివరిస్తూ ప్రశంసించారు. చిన్న వయసులోనే సామాజిక దృక్పథం కలిగి, విశిష్ట సేవలందించిన ఆయనను కొనియాడారు. ఇప్పటికే పలు పురస్కారాలు అందుకున్న శ్రీకాంత్ ను యువత ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవలో పాల్గొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. తెలుగు వెలుగు సాహితి వేదిక నిర్వాహకులు పోలోజు రాజ్ కుమార్, శాంతి కృష్ణ, పొన్నేకంటి శ్రీనివాస్, యూట్యూబ్ స్టార్ ఆర్ఎస్.నంద తదితరుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర, ఫాండిచ్చేరి నుంచి వచ్చి హాజరైన పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

### గవర్నర్‌ను కలవనున్న బీఆర్ఎస్ బృందం

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి**

సింగరేణి కుంభకోణంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ కీలక అడుగు వేయనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో పార్టీ నేతల బృందం గవర్నర్‌ను కలిసి సింగరేణి అంశంపై పూర్తి వివరాలు అందజేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సింగరేణి వ్యవహారంలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న బీఆర్ఎస్, ఈ కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అలాగే మరికొందరు మంత్రుల పాత్ర ఉందని ఫిర్యాదులో ప్రస్తావించనున్నట్లు సమాచారం. ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా ఈ స్థాయి లూటీ సాధ్యమే కాదని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. సింగరేణి నిధుల దుర్వినియోగం, నిర్ణయాల్లో అక్రమాలు, ప్రభుత్వ పెద్దలకు లబ్ధి చేకూర్చేలా జరిగిన చర్యలపై సాక్ష్యాధారాలతో కూడిన నివేదికను గవర్నర్‌కు సమర్పించనున్నట్లు బీఆర్ఎస్ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని గవర్నర్‌ను కోరనున్నట్లు తెలిపింది. ప్రజా సంపద రక్షణ, పారదర్శక పాలన కోసం ఈ పోరాటం కొనసాగుతుందని పార్టీ నేతలు స్పష్టం చేశారు.

వేద న్యూస్

మంగళవారం జనవరి 27, 2026

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

**వేద న్యూస్, ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని, ఆనాటి త్యాగధనుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరాంకితులు కావాలని, వారు చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా టీజేఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. విలువలు కలిగిన జర్నలిజం భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రెడ్డి, సహాయ



కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు ఈసంపల్లి వెంకటేశ్వర్లు, బి. అప్పారావు, మోదుగు శ్రీధర్, గోవిందు, విశ్వసేన రవీందర్, రోషి రెడ్డి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సంతోష్ ,మోహన్,జోసఫ్, బోనగిరి యాదగిరి, వెంకట్ ,పెంటి వెంకటేశ్వర్లు, నాయుడు,శేఖర్, రామకృష్ణ, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ

**– బరిలోకి ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా అభ్యర్థులు**



**వేద న్యూస్, వరంగల్:**

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలో నిలవనున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు, జనసేన పార్టీ జిల్లా నాయకుడు తాళ్లపెల్లి బాలు గౌడ్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో జనసేన అభ్యర్థులను బరిలో నిలిపే యోచనలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలోని వర్దన్నపేట, నర్సంపేట, హనుమకొండ జిల్లాలోని పరకాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు, మహబూబాబాద్, కే సముద్రం, స్టేషన్ ఘనపూర్, జనగామ, చేర్యాల మున్సిపాలిటీలలో జనసేన పోటీలో ఉంటుందని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతంపై అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులను గెలిపించేందుకు జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ పరిపాలన లక్ష్యం



**– అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**– కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ**

**వేద న్యూస్, ఖమ్మం ప్రతినిధి :**

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ పరిపాలన యొక్క ప్రధాన లక్ష్యమని, ఇందుకు అధికారులు సమన్వయంతో, చిత్తశుద్ధితో పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ స్పష్టం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశం స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగాన్ని రూపొందించుకుని 1950 జనవరి 26న అమలులోకి తీసుకువచ్చి ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందని గుర్తు చేశారు. ప్రభుత్వ విధానాలు ప్రజల వరకు సమర్థవంతంగా చేరాలంటే అధికారులు అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని, రాబోయే మునిసిపల్ ఎన్నికలు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలులో అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ డా. శ్రీజ ఆదేశించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగ ఆత్మను పరిరక్షిస్తూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బందికి, జిల్లా ప్రజలందరికీ గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, ఎస్‌బీ సీఐ రాము, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, జమ్మికుంట:**



జమ్మికుంట పట్టణంలోని 27 వార్డులో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని  ఎగురవేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను సాంఘిక బాధ్యతతో జరుపుకున్నారు. కార్యక్రమంలో 27 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బొమ్మనేని రాకేష్, గాజుల భాస్కర్, శీలం శ్రీను, మహేందర్, మోహన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– విద్యార్థులకు బహుమతుల ప్రదానం**



**వేద న్యూస్, కారేపల్లి:**

భజ్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని బొక్కలతండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ జాతీయ జెండాలు, విద్యార్థుల నినాదాలతో మారుమోగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ హనుమంతరావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇటీవల నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను సర్పంచ్ అభినందించి, విజేతలకు బహుమతులు అందజేశారు. గణతంత్ర వేడుకల అనంతరం మేరా గావ్ – మేరీ దరోహర్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, వార్డు సభ్యులు, జర్నలిస్టులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు

**వేద న్యూస్, సింగరేణి:**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వెంకట్యాతండా గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల లో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేశభక్తి వాతావరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, ఉపాధ్యాయురాలు విజయతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు జనగణమన గీతాన్ని ఆలపించారు. సింగరేణి మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ దేవ్లా నాయక్ మాట్లాడుతూ.. గణతంత్ర స్ఫూర్తిని కాపాడుకోవాలని, విద్యార్థులు దేశానికి గర్వకారణంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దంపతులు బానోత్ భూలి– బానోత్ దేవ్లా నాయక్‌లను హెచ్‌ఎం సువర్ణ, ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ బానోత్ భూలి, ఉప సర్పంచ్ బానోత్ రమేష్, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్ బహుమతులు అందజేశారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడంతో వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రచారంలో డాక్టర్ సురంజన్ దూకుడు

**– 16వ వార్డులో..**

**వేద న్యూస్, జమ్మికుంట:**



జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ఖచ్చితంగా పోటీ చేస్తున్నానని డాక్టర్ సురంజన్ స్పష్టం చేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారికి ఇదే తన హెచ్చరిక అని ఆయన సోమవారం గట్టిగా హెచ్చరించారు. జమ్మికుంట అభివృద్ధే తన ధ్యేయం, లక్ష్యం అని పేర్కొన్నారు. తనని నమ్ముకున్న ప్రజలకు తన వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చాయని వెల్లడించారు. వైద్య వృత్తి ద్వారా ఇప్పటివరకు అనేక మంది నిరుపేదలకు సేవలందించిన తాను, ఇకపై అభివృద్ధి దిశగా రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ నేతృత్వంలో పనిచేయడమే తన ధ్యేయమని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ భావనలే తనకు మార్గదర్శకమని డాక్టర్ సురంజన్ అన్నారు. 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు పొనగంటి మల్లయ్య,సతీష్ రెడ్డి, దేశిని కోటి, వాసాల రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బృహత్తర కార్యక్రమం



**– అగ్రికల్చర్  ప్రైవేట్ ఉద్యోగులకు రూ.10 లక్షల బీమా**

**– ఇన్సూరెన్స్ బాండ్ పత్రాలు అందజేత**

**– ఫర్టిలైజర్ షాప్స్ అసోసియేషన్, ఏవో కు యూనియన్ అధ్యక్షుడు కృతజ్ఞతలు**

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట ఫర్టిలైజర్ షాప్స్ అసోసియేషన్, మండల వ్యవసాయ అధికారి సౌజన్యంతో జమ్మికుంట అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ బృహత్తర కార్యక్రమం చేపట్టింది. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ జమ్మికుంట మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క ఎంప్లాయ్ కి రూ.10 లక్షల చొప్పున 80 మంది సభ్యులకు ఇన్సూరెన్స్ చేయించారు. ఇందుకు సంబంధించి ఇన్సూరెన్స్ బాండ్ పత్రాలను ఉద్యోగులకు అందజేశారు. ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ.. తమకోసం, తమ కుటుంబాల భద్రత కోసం ఆలోచించిన అసోసియేషన్ వారికి, ఏవో గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్పందన బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆపదలో ఉన్నవారికి రక్తం అందించి ప్రాణాలు నిలబట్టే పవిత్ర కర్తవ్యానికి కట్టుబడి 15 మందితో బ్లడ్ డొనేషన్ క్యాంప్ చేపట్టారు. కార్యక్రమంలో రాజు, పిట్టల మధు, చిలక శివ, రాజేష్, నవీన్ గౌడ్, సీ హెచ్ ఉపేందర్, పెద్ది సంతోష్, అంబీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని మారుతీ నగర్ లోనీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఐఎంఏ హుజురాబాద్ జమ్మికుంట శాఖ అధ్యక్షుడు డాక్టర్ కనవేన  తిరుపతి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులను ఉల్లంఘన చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు రాజేశ్వరయ్య, శ్రీనివాస్ రెడ్డి సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి ,శ్రీనివాస్, రాము, సురేష్, కిషోర్, శ్రీనివాస్, రాణి ,వాణి,స్వర్ణలత, ఆమని మౌనిక, సింధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



**– ఐఎంఏ ఆఫీసులో..**

# సేవే పరమావధిగా ముందుకు సాగుతా..

**- 19 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రాయబారపు సురేష్**



**వేద న్యూస్, జమ్మికుంట:**

రాబోయే మున్సిపల్ ఎన్నికలలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు కౌన్సిలర్ బీజేపీ అభ్యర్థిగా రాయబారపు సురేష్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..న్యాయం కోసం, ధర్మాన్ని నిలబెట్టేందుకు తాను బరిలో.. నిలిచి ముందుకు వెళు తున్నట్టు పేర్కొన్నారు. తన ను ఆశీర్వదించి ఒక అవకాశం కల్పిస్తే నిస్వార్థంగా సేవ చేస్తూ.. వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి రావడంలేదని నిస్వార్థంగా నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో ఉండటం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజీపడకుండా సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలను చేతులెత్తి ప్రార్థించారు. తనను నిండు మనసుతో ఆశీర్వదించి.. కౌన్సిలర్ గెలిపిస్తే..19 వవార్డు ప్రజలందరికీ అర్హులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా బాధ్యత వహిస్తానని సురేష్ చెప్పారు. ఆడపిల్ల పుడితే కానుకగా పురిటి ఖర్చుల కింద రూ.5,016అందజేస్తానని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు (మౌలిక సదుపాయాల ) వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాననీ స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్త వహిస్తానని, వార్డు పరిధిలో అనివార్య కారణాల వల్ల ఎవరైనా జరిగిపోతే దహన సంస్కారాలకు రూ.5 వేలు అందజేస్థాన ని పేర్కొన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఆదివారం "వార్డు సందర్శన" చేస్తానని వెల్లడించారు. వార్డు ప్రజలందరికీ ముందస్తు సమాచారంతోనే కార్యక్రమాల నిర్వహణ చేస్తానని, యువత ముఖ్యంగా నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు సంబంధించి విశ్వసనీయ సమాచారము అందజేస్తాన నీ, వృద్ధులకు, మహిళలకు పింఛన్లు వార్డులోనే సమీప గమ్యస్థానంలోనే ఇప్పిస్తామనీ స్పష్టం చేశారు.ప్రజా శ్రేయస్సు యే లక్ష్యంగా తాను ముందుకు సాగుతానని, జనం పక్షాన ముందు ఉండి నడిపించే నాయకుడిగానే కాక సేవకుడిగా 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటానని సురేష్ హామీ ఇచ్చారు. ప్రజలు తనను ఆదరించి.. ఆశీర్వదించాలని, ఒక్క అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా జీవించాలి

**- బాధితులకి న్యాయం జరిగితేనే రాజ్యాంగానికి సార్థకత**
**- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు**
**- జిల్లా క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ**



**వేద న్యూస్, మెదక్:**

మాతృభూమి కోసం అనేక మంది మహనీయులు ప్రాణత్యాగం చేసిన ఫలితంగానే భారత రాజ్యాంగం లభించిందని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్యాంపు కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు అత్యంత విశిష్టమైనదని, ఆ మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని పిలుపునిచ్చారు. సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం ఆధారంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకే రాజ్యాంగం రూపుదిద్దుకున్నదని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని, ప్రతి బాధితుడికి న్యాయం అందినప్పుడే రాజ్యాంగానికి నిజమైన సార్థకత ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం గెలుచుకునేలా సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, రంగా నాయక్, సీఐలు సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, మహేష్, జార్జ్, శైలందర్, రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల శాయంపేట మండల కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా సామల సూర్యప్రకాష్**



**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గాన్ని జిల్లా సీనియర్ జర్నలిస్ట్ గన్ను సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా దుంపల మహేందర్ రెడ్డి (వెలుగు), అధ్యక్షులుగా సామల సూర్యప్రకాష్ (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా మాలోతు దేవ్ సింగ్ (దిశ), ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీధర్ (ఆంధ్రప్రభ), సహాయ కార్యదర్శిగా కొమ్ముల సతీష్ కుమార్ (వార్త), కోశాధికారిగా మంత్రి రమేష్ బాబు (సూర్య), ప్రచార కార్యదర్శిగా చూడు రవీందర్ (తెలుగు ప్రభ) ఎన్నికయ్యారు. అలాగే సలహాదారులుగా మంత్రి వెంకటేశ్వర్లు (సాక్షి), బాసని నాగభూషణం (వరంగల్ వాయిస్), తుడుం క్రాంతి కుమార్ (న్యూస్ 10), కొత్తపల్లి నవీన్ కుమార్ (ఆంధ్రజ్యోతి)లను, కార్యవర్గ సభ్యులుగా మునుకుంట్ల వేణు (ఈనాడు), బత్తుల కార్తీక్ (ప్రజా దర్బార్), మామిడి ప్రమోద్ కుమార్ (వేద), బాసని మల్లికార్జున్ (నేటి ధాత్రి), బలిజె వేణు (పీపుల్స్ డైరీ)లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సామల సూర్యప్రకాష్ మాట్లాడుతూ, మండలంలోని జర్నలిస్టులకు ఎదురయ్యే ప్రతి సమస్యను ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# మండలంలో సంబరంగా గణతంత్ర వేడుకలు

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**

వేములపల్లి మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమలత సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేములపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై డి. వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. అలాగే మండల వ్యవసాయ విస్తరణ అధికారి కిషోర్ తన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం, హక్కుల కోసం పోరాడిన మహనీయుల ను స్మరించు కున్నారు. ప్రతి సంవత్సరం రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈవీ శ్రీనివాస్ రావుకు మెరిటోరియస్ అవార్డు

**వేద న్యూస్, హనుమకొండ:**

హనుమకొండ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు, సామాజిక వేత్త ఈవీ శ్రీనివాస్ రావుకు మెరిటోరియస్ అవార్డు అందజేశారు. ఈ అవార్డును హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్, వరంగల్ సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ధార కవిత ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ఈ గౌరవం తనపై బాధ్యతను మరింత పెంచిందని, అందరి సహకారంతో భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొంటానని తెలిపారు.



# రాజ్యాంగం వల్లే దేశ పౌరులందరికీ సమాన హక్కులు

**- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**వేద న్యూస్, కారేపల్లి:**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే దేశ పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ లభించాయని అన్నారు. వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై "భారత్ మాతా కీ జై", "జై హింద్" నినాదాలతో కార్యాలయాన్ని మారుమోగించారు. అనంతరం ఎమ్మెల్యే అందరినీ పలకరిస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# రుద్రూర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, రుద్రూర్:**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రుద్రూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రుద్రూర్ గ్రామంలోని పోలీస్ స్టేషన్, గాంధీ చౌక్, గ్రామపంచాయతీ కార్యాలయం, సహకార సంఘం, తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ఐకేపీ కార్యాలయం, బీజేపీ పార్టీ కార్యాలయం, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, తహశీల్దార్ తారాబాయి, ఎంపీడీఓ బాల గంగాధర్, ఎస్సై పి. సాయన్న, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు

**వేద న్యూస్, శాయంపేట:**




శాయంపేట మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. ఇటీవల క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజబాబు, సదానందం, పద్మ, సత్యప్రసాద్, రాము, వంశీధర్, శ్రీనివాస్, రాజిరెడ్డి, రాజేష్ శర్మతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహోన్నతుల ఆశయాలను కొనసాగించాలి

**- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి**

**వేద న్యూస్, చొప్పదండి:**

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తుల ఆశయాలను కొనసాగించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు బత్తిని సంపత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు ప్రజలకు సమాన హక్కులు, వివిధ సంక్షేమాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, లోక రాజేశ్వర్ రెడ్డి, ఎం.డి. అజ్జు, గంగయ్య, జీవన్, గోవులకొండ శ్రీనివాస్, తిరుపతి, నర్సయ్య, మహేష్, అనీల్, పొరండ్ల నితీష్, రాజరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో రిపబ్లిక్ డే వేడుకలు

**వేద న్యూస్, చొప్పదండి:**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. తదుపరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన మహేశుని సంధ్య మల్లేశం కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

మంగళవారం జనవరి 27, 2026

## శ్రీరామలింగేశ్వర దేవాలయ చైర్మన్‌గా విద్యాసాగర్

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**



ఆమనగల్లు గ్రామంలో పురాతన కాలం నుంచి పేరుగాంచిన శ్రీ రామలింగేశ్వర దేవాలయ చైర్మన్‌గా సోమవారం బ్రహ్మదేవర విద్యాసాగర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్, లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్ నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కలిసి విద్యాసాగర్‌కు ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ మాట్లాడుతూ, దేవాలయ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని అన్నారు. మార్చి నెలలో జరగనున్న శ్రీ రామలింగేశ్వర జాతరను గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## టేక్మాల్ మండల వ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు

**వేద న్యూస్, టేక్మాల్:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తులసిరామ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రియాజ్ దిన్, పోలీస్ స్టేషన్‌లో అరవింద్ కుమార్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాంప్రసాద్, టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుధాకర్, వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం గోపాల్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ హర్షిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఎల్లుపేట్, వేలుపుగొండ, సాలోజిపల్లి, కాదులూరు, షాబాద్ లంబాడి తండా, సూరంపల్లి, కమ్మరికత, చెరువు ముందటి తండా, బోడగట్టు, చంద్రు తండా, తంప్లూర్, కుశంగి, బొడ్మాట్ పల్లి, వెంకటపూర్, సంగ్య తండా, అచ్చనపల్లి, దన్నురా తదితర గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తులసిరామ్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో జీవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దేశాభివృద్ధికి అందరి భాగస్వామ్యం అవసరం

- రాజ్యాంగ హక్కులు, బాధ్యతలు తప్పనిసరిగా పాటించాలి
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వక్తలు

**వేద న్యూస్, వీర్నపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని తెలిపారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశం కోసం సేవలందించిన పలువురిని ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- దాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్ దేవునూరి రవీందర్



**వేద న్యూస్, శంకరపట్నం:**

సమాజంలో ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే జర్నలిస్టులపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని జర్నలిస్టులపై జరిగే దాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్ దేవునూరి రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న సోమయ్య తన విధి నిర్వహణలో భాగంగా వార్తలు రాసినందుకు కొందరు వ్యక్తులు దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనను ఖండిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై జర్నలిస్టులు రాస్తారోకో నిర్వహించారని తెలిపారు. జర్నలిస్టులు నినాదాలు చేస్తూ నిరసనకు దిగడంతో పోలీస్ స్టేషన్ నుంచి వంకాయగూడెం వరకు భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడిందన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జర్నలిస్టులను సమన్వయంతో రాస్తారోకో విరమింపజేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోరం శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు గోపి శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోరిమి వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేష్, కోశాధికారి గొర్ల అనిల్ యాదవ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు

**వేద న్యూస్, మందమర్రి:**

మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరై మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం సింగరేణి ఎస్ అండ్ పీసీ, ఆర్ఆర్ఆర్ టీ, పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కోల్ ఇండియా స్థాయిలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన నీలాల శ్రీనివాస్ బృందానికి బహుమతులు అందజేశారు. అలాగే ఏరియాలోని 10 మంది ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, డీజీఎం పర్సనల్ అశోక్, ఏరియా ఇంజనీర్ ఈ & ఎం బాలాజీ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్య నారాయణ, అధికారులు, సిబ్బంది, యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం

**వేద న్యూస్, రుద్రూర్:**



రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామంలో మధు ప్రీమియర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా సులేమాన్ నగర్ విన్నర్ టీంకు కొత్తపల్లి రవికిరణ్ రూ.10వేల నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతిగా రాణంపల్లి రన్నర్ టీంకు బీఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ సహకారంతో రూ.5,000 నగదు బహుమతిని ఎస్సై సాయన్న చేతుల మీదుగా అందజేశారు. అలాగే రుద్రూర్ గ్రామానికి చెందిన శేర్యాల శ్రీనివాస్ గౌడ్ తండ్రి శేర్యాల మారుతి గౌడ్ జ్ఞాపకార్థంగా రూ.1,111 నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండలవాడి శంకర్, టోర్నమెంట్ ఆర్గనైజర్, బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు, దౌర్ సాయిలు, గుండూరి శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంవిధాన స్ఫూర్తి అందరిలో ఉండాలి

**వేద న్యూస్, చొప్పదండి/రామడుగు:**

- గణతంత్ర వేడుకల్లో వక్తలు



ప్రతి వ్యక్తి తన హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి జీవనం సాగించాలన్నదే గణతంత్ర దినోత్సవ సందేశమని పలువురు పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన టెడ్ టాక్ (ఇంగ్లిష్ ఉపన్యాస) పోటీలో ప్రథమ స్థానం సాధించిన వడ్లూరి శివ ప్రియను వేదికపై ఘనంగా అభినందించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, అన్ని విషయాల్లో ప్రతిభ చూపుతూనే ఆంగ్ల భాషపై మరింత పట్టు సాధించాలని సూచించారు. ఆంగ్ల భాష వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ పలువురు ప్రముఖుల ఉదాహరణలు పేర్కొన్నారు.

## జర్నలిస్టుల కమిటీకి ఉప సర్పంచ్ సన్మానం

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండలంలో నూతనంగా ఏర్పడిన జర్నలిస్టుల కమిటీకి శాయంపేట ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి దిశానిర్దేశకులని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే వారి పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. నూతన కమిటీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జర్నలిజం విలువలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడిపే విజయ్, గాజె రాజేందర్, మారేపల్లి మోహన్, ధైనంపల్లి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**వేద న్యూస్, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రజక సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అలువాల ధర్మయ్య, ఐల్లమ్మ విగ్రహానికి రజక సంఘం తరపున పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఐల్లమ్మ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ పలువురు రజక సంఘం సభ్యులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అలువాల చల్లయ్య, రాజయ్య, ముత్తయ్య, శంకరయ్య, బూమయ్య, కనుకయ్య, రాములు, నరసయ్య, తిరుపతి, లచ్చయ్య తదితరులతో పాటు అనంతపల్లి గ్రామానికి చెందిన స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్రం వేళ మద్యం అమ్మకాలు

- చూడటానికి కిరాణా షాపు.. అమ్మేది మాత్రం మందు సీసాలు

**వేద న్యూస్, బోయినిపల్లి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం రోజున మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగాయి. మినీ వైన్స్ పేరిట బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి, అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపుల కారణంగా యువత మద్యానికి బానిసలై భవిష్యత్తును కోల్పోతున్నారని, తాగుడి వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్న ఘటనలు రోజూ చూస్తున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి, బైండోవర్ కేసులతో సరిపెట్టుకుంటూ నిర్వాహకులను వదిలేస్తుండటంతో బెల్ట్ షాప్ నిర్వాహకుల ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోతోందని విమర్శిస్తున్నారు. మండలంలో బెల్ట్ షాపుల దందా నయా మాఫియాగా మారిందని, ఉన్నతాధికారులు మౌనం వహించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో అర్థం కావడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రత్యేకంగా అనంతపల్లి గ్రామంలో వైన్స్ షాపులకు దీటుగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని తెలిపారు. జాతీయ జెండా ఎగరవేసిన గణతంత్ర దినోత్సవం రోజుకూడా రాత్రి, పగలు అనే తేడా లేకుండా మద్యం విక్రయాలు సాగినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ షాపులపై తక్షణమే చర్యలు తీసుకుని, ఈ అక్రమ మద్యం వ్యవస్థను నిర్వీర్యం చేసి తమ కుటుంబాలను, గ్రామాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.




## తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**వేద న్యూస్, మందమర్రి:**

మందమర్రి తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మండల ఎంపీడీవో రాజేశ్వరరావు, ఆర్ఐ గణపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సో తుకు సుదర్శన్, గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, మంద తిరుమల్, కాంగ్రెస్ నాయకులు, వీఆర్వోలు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, కుల సంఘాల నాయకులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# డా.అంబేద్కర్, కట్టయ్య బాటలో నడుస్తా



**– తరాల రాజమణి**

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

కరీమాబాద్ అంబేద్కర్ నగర్ కాలనీలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ కమిటీ కరీమాబాద్ తోలి మహిళ నూతన అధ్యక్షురాలుగా తరాల రాజమణిని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అంబేద్కర్ భవన్ ముందు వున్న మహనీయుల విగరహాలకు పూల మాలలు వేసి జెండా ఆవిష్కరించిన అంబేద్కర్ భవన్ కమిటీ అధ్యక్షురాలు తరాల రాజమణి మాట్లాడు తూ తనపై అభిమానంతో ఒక పెద్ద బాధ్యతను అప్పగించారు. నమ్మకాన్ని పోగొట్టుకోకుండా బాధ్యతాయుతంగా ఉంటామని అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బొమ్మల్ల కట్టయ్య నడిచిన బాటలోనే తాను కూడా నడుస్తూ నడిపిస్తూ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను, వార్డ్ పెద్దలను మహిళ నాయకులను కలుపుకొని వారి సలహాలు తీసుకుని బాధ్యతగా అంబేద్కర్, కట్టయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల్ల అంబేద్కర్, భవన్ కమిటీ మాజీ అధ్యక్షులు కడారి కుమార్ నీలం మల్లేశం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాజు, రవితేజ,శ్యామ్,రాజు, నరేష్,హరీష్, సుధాకర్, సురేష్, వినోద్,కిరణ్,రజినీ,రాజు, దేవేందర్, అశోక్,వినయ్, సిద్దార్థ, రాహుల్,మహిళలు నాయకులు కళావతి, మనోహర, నాగమణి, నవనీత, భాగ్యలక్ష్మి, కొమురమ్మ ,రేణుకా, స్వరూప,సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద్ విద్యానికేతన్ లో రిపబ్లిక్ డే వేడుకలు






**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఆనంద్ విద్యానికేతన్ హైస్కూల్‌లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కారాటే శిక్షణ పొందిన విద్యార్థుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు విద్యార్థులు ప్రసంగాలు చేస్తూ దేశాభివృద్ధిలో విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# టీడీపీ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు

**వేద న్యూస్, మెట్పల్లి:**




తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను కోరుట్ల నియోజకవర్గ పరిధిలో ని మెట్పల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్మరిం చుకుంటూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజ్యాంగం ద్వారా పేదలకు రాజ్యాధికారాన్ని అందించిన నందమూరి తారకరామారావు సేవలను నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ అడాక్ కమిటీ సభ్యులు తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు జరిపోతుల చందు, మెట్పల్లి మండల అధ్యక్షుడు కొండ రవికుమార్, కోరుట్ల మండల అధ్యక్షుడు దురుశెట్టి విద్యాసాగర్, సీనియర్ నాయకులు సురుగు అంజ గౌడ్, పోతని సత్యం, కంబా నాగరాజు, జక్కని రమేష్, కోవూరు వెంకట్రావు, తన్నీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# రాష్ట్ర వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడిగా వెంకన్న

**వేద న్యూస్, కాజీపేట:**



తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం నూతన ఉపాధ్యక్షుడిగా గండికోట వెంకన్నను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అల్లుమల్లు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ వడ్డెర కుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లపు మల్లికార్జున్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు కంది రాజు, శివరాత్రి శంకర్, మండల అధ్యక్షుడు శివరాత్రి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల బీసీ హాస్టల్‌లో పండ్లు, బుక్స్ పెన్స్ పంపిణీ

**వేద న్యూస్, మల్యాల:**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా మల్యాల మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మల్యాలలోని బీసి వసతి గృహంలోని విద్యార్థులకు పండ్లు బుక్స్ పెన్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్లోని విద్యార్థులకు హాస్టల్ నుండి స్కూల్ కీ దాదాపు 2 కి. మీ దూరం ఉండడంతో 300 కేపాసిటీ గల హాస్టల్ లో కేవలం 70మంది మాత్రమే ఉన్నారని తల్లిదండ్రులు కూడా చేర్పించడానికి ఆసక్తి చూపడం లేదని జనసైనికుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్య పరిష్కారానికి జనసేన పార్టీ తరపున పోరాడతామణి హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో జనసైనికులు శ్రీనాథ్, షాబీర్, ప్రభాకర్, మధుకర్, శశికుమార్, విష్ణువర్ధన్, లవన్, వెంకటేష్, గంగాధర్, అఖిల్, సంతోష్ల తో పాటు ముత్యంపేట మధుట్ల గ్రామాల జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# బోయినిపల్లి మండలంలో రిపబ్లిక్ డే వేడుకలు

**– వివిధ వేషధారణలతో అలరించిన చిన్నారులు**



**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలు, ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు ఉత్సాహభరితంగా వేడుకలు నిర్వహించారు. పాల కేంద్రం నుంచి ప్రారంభమైన విద్యార్థుల ర్యాలీ జాతీయ జెండాలు పట్టుకుని, దేశభక్తి నినాదాలతో మండల కేంద్ర వీధుల గుండా సాగింది. వివిధ వేషధారణలతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ర్యాలీ అనంతరం పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశభక్తి గీతాలు, ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలు విద్యార్థుల్లో దేశంపై ప్రేమను, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# సెక్రెడ్ హార్ట్ హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**– ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఫాదర్ తాపెట్ట షోరీ, ఫాదర్ ప్రభాకర్**

**వేద న్యూస్, ఖమ్మం ప్రతినిధి :**

దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను విద్యార్థుల్లో మరింతగా నాటే లక్ష్యంతో ఖమ్మం నగరంలోని 59వ డివిజన్లో సెక్రెడ్ హార్ట్ హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం డయోసిస్ వికార్ జనరల్ ఫాదర్ తాపెట్ట షోరీ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మరో ముఖ్య అతిథిగా ఫాదర్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాదర్ తాపెట్ట షోరీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఆ హక్కులను బాధ్యతతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం, నైతిక విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అదేవిధంగా ఫాదర్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, దేశభక్తి భావంతో విద్యాభ్యాసం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ స్టెఫీ మాట్లాడుతూ చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం క్రీడలు, వివిధ పోటీలలో రాణించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీకే ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బికే ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పల్లం పద్మ- రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బికే ఫ్రెండ్స్ యూత్ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వ హిస్తున్నా రని అన్నారు. మును ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని వారు ఆశించారు.

# దామరచర్ల మండలంలో గణతంత్ర వేడుకలు

**వేద న్యూస్, దామరచర్ల:**



దామరచర్ల మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. దామరచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, దామరచర్ల సర్పంచ్ బంటు రేణుక సిరి, ఉపసర్పంచ్ ప్రియాంక, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్, పి. కోటి రెడ్డి, డి. వెంకటేశ్వర్లు, శ్యామ్, పూర్ణ, శంబయ్య, దాస్, దయానంద్, నర్సయ్య, వీరబాబు తదితరులు హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# శ్రీవాణి హైస్కూల్లో గణతంత్ర వేడుకలు

**వేద న్యూస్, వనపర్తి జిల్లా:**




వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హైస్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల అడ్వైజర్ టీజే విశ్వేశ్వర్, ప్రిన్సిపాల్ లతా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భరతమాత, డాక్టర్ బీఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ‘జై జవాన్ జై కిసాన్’, ‘ఆపరేషన్ సింధూర్’, ‘సేవ్ డ్రైవ్ – సేవ్ లైఫ్’, మొక్కల పెంపకం వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ రాష్ట్రాల సంప్రదాయ దుస్తులు, పగిడీలు, జెండా రంగుల టోపీలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాయి. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషితో వేడుకలు ఎంతో విజయవంతంగా జరిగాయని అభినందించారు. ప్రిన్సిపాల్ లతా మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు, దేశభక్తిని పెంపొందించే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. చివరగా వివిధ క్రీడలు, విద్యా ప్రతిభలో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంత, చైతన్య, నాగలక్ష్మి, నసీమ, శిరీష, పార్వతి, భారతి, స్వర్ణ, సాయి, తెలుగు తిరుమలేష్, వెంకటేష్ గౌడ్, సతీష్ నసీబ్, నోఫెల్ సుభాషిప్ తదితరులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు



**వేద న్యూస్, చిన్న చింతకుంట:**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో చిన్న చింతకుంట మండలానికి చెందిన నలుగురు అధికారులకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చిన్న చింతకుంట ఎస్సీ హాస్టల్ వార్డెన్ విజయ్ కుమార్, ఏపీఓ నవీన్ కుమార్, ఎంపీడీవో లక్ష్మి నరసింహ, తహసీల్దార్ ఎల్లప్పలకు ఉత్తమ సేవలందించినందుకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ప్రభుత్వ సేవల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు వీరిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



వరంగల్ నగర లోని దేశాయిపేట గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జన్ను పూర్ణ ప్రసన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎంప్లాయ్ జన్ను ఆనందరావు ( అబ్రహం) విచ్చేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల జూడో కాంపిటీషన్ లో జాతీయస్థాయిలో దేశాయిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి జన్ను హర్షవర్ధన్ ఎంపికై పంజాబ్ రాష్ట్రంలో ప్రతిభ కనపరచినందున హర్షవర్ధన్ ను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు జన్ను ఆడమ్, జన్ను నూతన్, గిన్నరాశీరాజు, జన్ను బండి స్వామి, సుధాకర్, సునీల్, ఐజక్ బిజెపి నాయకులు జన్ను సుబ్రహ్మణ్యం, దామెర రమేష్, జెకె దయాకర్, అశోక్, బిక్షపతి, కొత్తూరు మోహన్, మహిళా నాయకులు జన్ను ప్రమీల, జన్ను ప్రభావతి, గోడి శాల వినోద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్
మంగళవారం జనవరి 27, 2026

# చిన్న చింతకుంటలో మువ్వన్నెల జెండా రెపరెపలు

**వేద న్యూస్, చిన్న చింతకుంట:**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్న చింతకుంట మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, హాస్టళ్లలో సోమవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై ఓబుల్ కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏవో రాజేష్ ఖన్నా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ఎల్లప్ప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం మాధవి, విద్యాశాఖ కార్యాలయం ఎదుట మురళీకృష్ణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో డాక్టర్ రాధ సత్య, ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట డాక్టర్ శిరీష, గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ మానస దశరథ జెండా ఎగురవేశారు. బీసీ హాస్టల్ ముందు వార్డెన్ రాములు, ఎస్సీ హాస్టల్ ముందు వార్డెన్ విజయ్ కుమార్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వద్ద ఎస్ఓ జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. మండల వ్యాప్తం గా జరిగిన ఈ కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.



# మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**వేద న్యూస్, మల్యాల:**

జగిత్యాల జిల్లా మల్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసిన మండల అధ్యక్షులు బొమ్మకంటి మహేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆడెపు భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# బోయినిపల్లి మండలంలో రిపబ్లిక్ డే వేడుకలు



**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో రిపబ్లిక్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నారాయణ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. జయశీల, ఎస్ఐ రమాకాంత్, ఏఎంసీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, బోయినిపల్లి సర్పంచ్ నల్ల మోహన్, మండల పంచాయతీ అధికారి ఏ. శ్రీధర్, మండల పర్యవేక్షకులు, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా జాతీయ పతాకం రెపరెపలాడగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది కలిసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

**వేద న్యూస్, వనపర్తి:**



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని పలువురు దివ్యాంగులకు సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రభుత్వ సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు స్కూటీ, బ్యాటరీ సైకిళ్లు, ట్రై సైకిళ్లు, ల్యాప్‌టాప్‌లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అవసరమైన సహాయాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంజిత్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వేద న్యూస్, వనపర్తి:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని భగీరథ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన మన ట్రెండ్స్ మచ్చా వస్త్ర దుకాణాన్ని సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ దుకాణాన్ని హైదరాబాద్‌కు చెందిన యువకులు శాంతి వర్ధన్, రాహుల్ ఏర్పాటు చేయగా, వారిని ఎమ్మెల్యే అభినందించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి వ్యాపార సముదాయాల ఏర్పాటు లాభదాయకమని, యువత ఉద్యోగాలకే కాకుండా వ్యాపార అవకాశాలపై కూడా దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. యువకులు చెడు మార్గాలను విడిచి భవిష్యత్తుకు ఉపయోగపడే మార్గాలను ఎంచుకొని ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# శంకరపట్నం మండలంలో మువ్వన్నెల రెపరెపలు

**వేద న్యూస్, శంకరపట్నం:**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శంకర పట్నం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్‌తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వీట్లు పంపిణీ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది, రాజకీయ పార్టీ నాయకులు, గ్రామస్తులు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం




**వేద న్యూస్, జమ్మికుంట;**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణం లోని కేరళ పాఠశాలలో ఘనంగా సెలబ్రేషన్స్ చేశారు. సోమవారం పాఠశాల లో జాతీయ జెండాను స్కూల్ చైర్మన్ కే ఎస్ బెన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా బె న్నీ మాట్లాడుతూ.. దేశం పట్ల ప్రతి ఒక్కరు గౌరవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయి నీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు

**వేద న్యూస్, కమలాపూర్:**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గుండె బాబు జెండా ఆవిష్కరించారు. కమలాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ జెండా ఎగురవేశారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కులవృత్తుల సంఘ భవనాలు, కార్మిక సంఘాలు, ఆటో యూనియన్ల వద్ద కూడా జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జై జవాన్- జై కిసాన్ నినాదాలతో వాతావరణం దేశభక్తితో నిండిపోయింది.

# ‘మాంటిస్సోరి’లో రిపబ్లిక్ డే వేడుకలు

**వేద న్యూస్, మందమర్రి:**




మందమర్రి పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాం డెంట్ పోలు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు పోలు సుజాత ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకొని వారి ఆదర్శాలను పాటించాలని విద్యార్థులకు సూచించారు. రాజ్యాంగ విలువలు, హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**వేద న్యూస్, ఖమ్మం ప్రతినిధి :**

భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుందని కొనియాడారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

# అమ్మ అశోక్‌కు ఉత్తమ సేవా అవార్డు

**వేద న్యూస్, శాయంపేట:**



మానవత్వాన్ని చాటుతూ సేవలందిస్తున్న సామాజిక సేవకుడు అమ్మ అశోక్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్, మంత్రి, ఎంపీ చేతుల మీదుగా సోమవారం ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఆకలితో ఉన్న అభాగ్యులకు ఒక పూట అన్నం పెట్టడం ద్వారానే అపారమైన తృప్తి లభిస్తుందని నమ్మే అమ్మ అశోక్, అనాథలకు కొడుకులా మారి నిరంతరం సేవలందిస్తున్నారు. ఆకలి కేకలతో అలమటించే వారికి ఆపన్నహస్తం అందిస్తూ, మానవతా విలువలను నిలబెడుతున్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది. అవార్డు అందుకున్న సందర్భంగా అమ్మ అశోక్ హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా సమాజ సేవను కొనసాగిస్తానని తెలిపారు.

# 108 ఉద్యోగికి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు



**వేద న్యూస్, కమలాపూర్:**

హనుమకొండ జిల్లా కమలాపూర్‌కు చెందిన 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బండ ఉపేందర్‌కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు లభించింది. భీంపల్లి గ్రామానికి చెందిన ఉపేందర్ తన విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, ప్రజలకు అందించిన విశిష్ట సేవలకుగాను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. సోమవారం హనుమకొండ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ సేవలను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# మల్యాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**వేద న్యూస్, మల్యాల:**



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గం మరియు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థుల వేశాధారణ అందరిని ఆకట్టుకుంది.

వేద న్యూస్

మంగళవారం జనవరి 27, 2026

# రూ.50 లక్షలతో కల్యాణ మండపానికి శంకుస్థాపన

- ఆశీర్వదిస్తే మహబూబ్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**వేద న్యూస్, మహబూబ్‌నగర్:**



మహబూబ్‌నగర్ నగరంలోని 26వ డివిజన్, పాత పాలమూరు ప్రాంతం శివశక్తి నగర్‌లోని శివాలయం సమీపంలో రూ.50 లక్షల ముడా నిధులతో నిర్మించనున్న నూతన కల్యాణమండపానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కల్యాణమండపం నిర్మాణంతో స్థానికులకు వివాహాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు సౌకర్యం కలుగుతుందని అన్నారు. గత పదేళ్లుగా నగరంలో అభివృద్ధి కుంటుపడిందని, చిన్న వర్షానికే వీధులు జలమయం అయ్యే పరిస్థితి ఉండేదని విమర్శించారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ప్రతి డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో పాటు పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1200 కోట్లతో ఇటీవల శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా మహబూబ్‌నగర్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**



ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పొనుకంటి చిన్న వెంకట్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వర్షకొండ ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని తెలిపారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించిన ఈ రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులు, బాధ్యతలు, న్యాయాన్ని కల్పించిందన్నారు. రాజ్యాంగ నిర్మాణానికి 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజులు పట్టిందని గుర్తు చేశారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను పాటించినప్పుడే మన పెద్దల ఆశయాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మల జయ నర్షయ్య, వార్డు సభ్యులు, నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సేవలో సాటిలేని షేక్ గౌసుద్దీన్

- మానసిక వికలాంగ, అనాథ పిల్లలకు దుప్పట్లు, టవల్స్ అందజేత

**వేద న్యూస్, కారేపల్లి:**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మరోసారి తన సేవా మనసును చాటుకున్నారు. స్థానిక మెఫి మానసిక వికలాంగుల, అనాథ ఆశ్రమంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో పాల్గొని 40 మంది చిన్నారులకు అవసరమైన నిత్యావసర సరుకులను అందజేశారు. చలి వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని చిన్నారులకు దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశారు. ఆకలితో ఉన్న పేదలు, అమ్మానాన్న లేని అనాథలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని షేక్ గౌసుద్దీన్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన, ముఖ్యంగా మానసిక వికలాంగులైన చిన్నారులకు సేవ చేయడం తన అదృష్టమన్నారు. పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తనకు నిజమైన తృప్తి అని, వీరందరిపై దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మెఫి ఆశ్రమ నిర్వాహకురాలు ప్రమీల, ప్రియాంక, అన్వేష్, ప్రతిభతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొని గౌసుద్దీన్ సేవా దృక్పథాన్ని ప్రశంసించారు.

# పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**వేద న్యూస్, టేక్మాల్:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ఎలుపేట్ గ్రామ పంచాయతీ పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి నృత్యాలు ప్రదర్శించి అందరినీ అలరించారు. కారాటే శిక్షణ పొందిన విద్యార్థులు చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు విద్యార్థులు ప్రసంగాలు చేసి దేశాభివృద్ధిలో విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మాధవి నర్సింహా రెడ్డి, ఉప సర్పంచ్ కుమ్మరి లక్ష్మయ్య, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయులు సాయి రెడ్డి, అలేఖ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాలమూరులో ఘనంగా గణతంత్ర వేడుకలు

**వేద న్యూస్, మహబూబ్‌నగర్:**




గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ నగరంలోని పరేడ్ మైదానంలో సోమవారం నిర్వహించిన అధికారిక వేడుకల్లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు వకీల్ భీమయ్య, వేదవతి, శ్యామలమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా ఎస్పీ డి. జానకి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గోవిందాద్రి గోశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**



వరంగల్ స్టేషన్ రోడ్ లోని శ్రీ గోవిందరాజస్వామి ఆలయం ప్రక్కన ఉన్న గోవిందాద్రి గోశాలలో గణతంత్ర దినోత్సవ మహోత్సవాలు సోమవారం నిర్వహించారు. గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి, గోవిందరాజ దేవస్థాన ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా స్వతంత్ర సమరయోధుల సంఘం కన్వీనర్ బొమ్మినేని శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్వతంత్ర సమరయోధుల సంఘం ఉపాధ్యక్షులు కత్తెర శాల కొమురయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల సంఘం సహాయ కార్యదర్శి హనుమకొండ మల్లయ్య, హనుమకొండ జిల్లా స్వాతంత్ర సమరయోధుల సంఘం అధ్యక్షురాలు కొడిపాక సక్కుబాయి, అలాగే స్వతంత్ర సమరయోధులు గుండు పెద్దన్న, కే. జనార్ధన్, తోటా సమ్మయ్య, వీరగోని జనార్ధన్, డాక్టర్ కుమారస్వామిలను సన్మానించారు. గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆల్ ఇండియా స్వతంత్ర సమరయోధుల సంఘం కన్వీనర్ బొమ్మినేని శ్రీనివాసరెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవిందరాజ స్వామి దేవాలయ పాలకవర్గ సభ్యురాలు గూడా శారద, కాంగ్రెస్ నాయకులు కొమ్ము అమర్, పోలేపాక యాకూబ్, గొంతి మోహన్ రెడ్డి, షాబోదు యోగి, షాబోదు రణదీప్, మార్కెట్ చందర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున స్థానికులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి, ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి మాట్లాడుతూ గోవిందాద్రి గోశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం, స్వతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించడం గర్వకారణమని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌తో పాటు స్వతంత్ర పోరాటంలో అమరులైన మహనీయులను స్మరించుకుంటూ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు.

# సర్పంచ్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**వేద న్యూస్, కారేపల్లి:**



ఆటలు ఆడడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చుని వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండల పరిధిలోని తోడీ తలగూడెం గ్రామంలో సర్పంచ్ బానోత్ ప్రియాంక కుమార్ ఆధ్వర్యంలో నాలుగు మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రియాంక కుమార్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాములు నాయక్ మాట్లాడుతూ, క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత క్రీడల వైపు మరింతగా ఆకర్షితులై ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రాం కిషోర్, వాంకుడోత్ విజయ్, గుగులోతు హరు, రవి, రాహుల్, సుజాత, కళ్యాణ్, సుధాకర్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన దేశభక్తి

**వేద న్యూస్, కాసిపేట:**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాసిపేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్ సునీల్ దేశ్‌పాండే జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీస్ వందనం స్వీకరించారు. మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి జెండా ఆవిష్కరించి రైతు సంక్షేమ పథకాలపై వివరించారు. కాసిపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఆంజనేయులు, దేవాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గంగారాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కాసిపేట ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు కంతం తిరుపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పాత్రికేయుల బాధ్యతను గుర్తు చేశారు. మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు శోభ చేకూర్చారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్ని చోట్ల జాతీయ గీతంతో కార్యక్రమాలు ముగిశాయి.



= కాసిపేట మండలంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

# చైనా మాంజాతో మరో ప్రాణహాని

**వేద న్యూస్ హైదరాబాద్ :**



చైనా మాంజా కారణంగా మరో విషాద ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ నగరంలోని లికూకట్‌పల్లిలిలో ఐదేళ్ల బాలిక ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్‌పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివరాల ప్రకారం, వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. ఒక్కసారిగా అదుపు తప్పి ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయాలవల్ల బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మాంజా ఎలా అక్కడికి చేరింది, ఎవరు విక్రయించారనే అంశాలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు.

# గుండెపోటుతో కుప్పకూలిన డ్రైవర్..




**వేద న్యూస్ అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఏసీ బస్సు ప్రయాణికులకు పెను ప్రమాదం తృటిలో తప్పింది . హైదరాబాద్ నుంచి విజయవాడ కు వెళ్తున్న అమరావతి ఏసీ బస్సు డ్రైవర్‌నాగరాజుకు గుండెపోటు రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి 19 మందితో బయలు దేరిన బస్సు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వద్ద డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో బస్సును పక్కకు ఆపి సీటులోనే మృతి చెందాడు. ఒల్లపూడికి చెందిన డ్రైవర్ నాగరాజు విజయవాడ డిపోలో పనిచేస్తున్నాడని అధికారులు వివరించారు. ప్రయాణికులను మరో బస్సులో విజయవాడకు తరలించినట్లు తెలిపారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073